ఆంధ్రభూమి వివిధ వ్యాసావళి

ఆదివారం 31-10-1971

(గతవారం తరువాయి)

'ప్రసన్నభారత' కర్త

శకుంతలను దుష్యంతుడు తిరస్కరించినా తర్వాత నెఱుంగ నిచ్చెను. అది విన్న శకుంతల పీడు నీకొమరుడు అంగాంగముల నుండి పుట్టినవాడు. వీనిని కౌగిలించుకొనుము దాని నీ యంగముల దైత న్యమేదైన సోకిన వాడు నీ రక్తము పంచుకొన్నవాడని చెప్పిన సందర్భములో నన్నయగారు పుత్రగాత్ర పరిష్వంగమును దరవిరి. వారి ధోరణి గంభీరము రాసు రాట్కవి వాక్కులీ తావున నిరళ మనుజ ముల, శిశిరముల. అందు కంటె నిండు శకుంతల మొఱవెట్టిన విధానమామె ముగ్ధ త్వమును, నిర్మల చిత్తమును దెలుపును

"పేడు నీ ప్రసాదమున వెలసినట్టి
బాలకుడు చేరున భరతుండితడు
కన్నుకొమరుని కౌగిలికంటె హృదయ
తాపపడగించునట్టి పదార్థమేది"?

సుతుడు తలివంద్రుల యంగాంగముల నుండి యుద్భవించును భవభూతి'అనంద గ్రంథి లేకోయ మపత్యమితి బధ్యతే"- యని యన్నాడు. 'దంపతుల పవిత్ర ప్రేమల యేకీభావమూర్తి సుతుడు. అట్టిది కన్నకుమారుని కౌగిలికనుకనే అతని హృదయ తాపపడగించెను

కణ్వమహర్షి వాక్కులు "అదపిల్లలకు శరణ్యే శరణ్యా" మని యద్యోధించును. భారతమున ద్రౌపదీ వివాహ సందర్భమతి విరళముగలేదు. కాని రాసు. రాట్కవి వర్ణులు మనోహరముగ వర్ణించినారు. పెండ్లిపందిట ద్రౌపది-

"మేఘమండలి నలరారు మెఱుపువోలె
హారమున దొప్పు నాణిముత్యంబువగిది
గగనమునవెల్గు శీతాంశుకళయనంగ
పెండ్లి పందిట ద్రౌపది వెలసెనంత"

ఇందు ద్రౌపదికి వాడిన విశేషణములు మూడు. 1. మెఱుపు 2 ఆణిముత్యము 3. శీతాంశుకళ ద్రౌపదికి 'కృష్ణ'యని పేరున్నది. ఆమె నల్లనిదనియనుకొందును అట్లయిన కవి వాడిన విశేషణములు కష్ట మనిపించును. అది త్రోసిరాజని చూచిన మనోహరమనిపించు. భీమునితో ద్రౌపది తన భంగపాటును గూర్చిచెప్పిన విధానము హృదయమును ద్రవింపఁజేయును.

"శాయలు కాచె చేతులిక శాత్రువదంబెడు
గన్నునన్నలన్
చేయుచునున్న సేవలను నేనిటు చేసి
యెఱుంగ మీకు నా
హ్యాయమెలర్ప నిచ్చిరిగనత్తకు గొంతికి
నైన నెన్నడున్
దేయగనైతి సేవలను నేనిక నుంకియు
లాభముండునే
ఎన్నటికైన నాపదలినీ యిటు కాపుర
ముండవంచునే
నెప్పటికప్పుడే ధృతిపహించుచునుండిని
'నాటి జూదమే
ముప్పులదెచ్చిపెట్టెనిక మున్గుట తప్పద
టంచురూఢిగా
నిప్పుడు తోచుచుండె దురదృష్టపడంగి
యదృష్టపట్టునే
రాజసేవయటన్న దుర్భరమటంచు
నేడు ధౌమ్యుడాదినవల్కునిక్కమయ్యె
నందు రాజులు సేవకులైన వేళ
పడెడు కష్టాలతెఱగు దైవమునకెఱుక"

ఎంత భావపూర్ణములీ పద్యములు ఏవం విధరచనా సౌందర్యమెపరిని కనులింత లింతలుగావిచ్చి చూడఁజేయదు కవిత యన్నది 'హృదయమును కదిలించునదిగా నుండవలెనన్న లక్షణమిది నన్వర్థమయి నది

విదుర నీతిలో విదగ్ధత పీఠింపదిగును. విదురుఁడిట్లు మనకు ఎంత సరళంగా, సహజంగా చెబుతున్నాడో చూపవలె.

"కాలు జారిన మరలింప గలదు గాని
నోరు జారిన మరలింప లేదు సుమ్మ"
"సర్వ భూతము లందును సమతలేని
యందు వేళ సంపదలుండు నీకు
పట్టు కానిచో మరణమైనంత శమ
దాదనే కష్టాలు మానవేండ"

[illegible] తమను గహింపఁబడని 'సనత్సు జాతీయ'మందు గ్రహింపఁబడినది గహన మయి [illegible] విషయమును కవి 'సుల భావలో[illegible]జేసిరి. కవి పండిన వాక్కులీ [illegible]డినవి- పండితుఁడైన వానికి గర్వ[illegible]రాదు అట్టివేళ నాతడు తప్పక చెడి[illegible]

[illegible] గుగరీతి ఒట్టియందు [illegible] పండి[illegible]ల్లు పనుచలోన [illegible]పడువాడె [illegible]నెట్టులైన [illegible]గలుగుఁజేటు" [illegible]పరప్పుడియుండు. [illegible] దోషములో [illegible]పరిందుకి [illegible]యైనను [illegible]మార్గమున్ [illegible]పరిష్టి పుటుప [illegible]టుల్ [illegible] బహుకష్ట [illegible]దినన్ [illegible]రక [illegible] విడువ [illegible] [illegible]పాటి "కాకి [illegible]" [illegible]పాటి [illegible]డుదరంబు [illegible] పలుమాటలెట్టి [illegible]

[illegible] నెప్పు [illegible]వి చక్కగా [illegible]

[illegible] పరమ[illegible]లో ననుసంధించు [illegible] వృత్తి [illegible] విరాగి మనసే [illegible]పాలు [illegible]పుములు ధరించి [illegible]పలో [illegible]రిగినంద [illegible]మున బువి [illegible]

[illegible] ఉదుసనెడ

ఇరివెంటి వెంకటరమణ

లోకానికి ప్రాణదాతయైనాడు సూర్యుఁడగ వానుఁడు.

"శివుఁడవునీవ భక్తుల కశేష వరంబుల
నిచ్చు వద్మనం
భవుఁడవు నీవ లోనులకు బాధలనెల్లను
రూపుమాపు మా
ధవుఁడవు నీవ తత్త్రయి విధాతవు
నీవయుటంచు నమ్మినీ
స్తవమును చేయుచుంటి నసుదాను
దయింగను "లోకనాయకా"

"ముని లోకైక శరణ్యమై సుఖదమై
పూతంబునై జ్ఞానసా
ధనమై భక్తి నివాసమై శుభదమై ధర్మ
ప్రబోధాత్మమై
ఘనమైమోక్షపథానుదర్శకమనైకన్యట్టు
నీ దృష్టినే
ననయంబున్ గనునట్టి శక్తినిడుమన్నా
'సూర్యనారాయణా'

త్వత్కృపావ్యాప్తి మోదవిస్తారకంబు
త్వత్కృపాలుప్తి ఖేదవిస్తారకంబు
విశ్వమంతయు నీలోన వెలుగుచుండు
ప్రాణ సంరక్షకుండవు భాస్కరుఁడవు

"వైనాకచో చెప్పిన"యాలిత్యాది శ్లోక
తాత్పర్యార్థమే యీ తృతీయ పద్యపు
చతుర్థపాదము.

కలియుగ ధర్మములను వివరించుచు కవిపుంగవుఁడు చెప్పినంతగ కవితదయము చెప్పలేదనుట తప్పుకాదనుకొందును. కలి ప్రభావమిట్టిదట.

"మూఢ జనులెల్ల కలిలోనఁ బ్రౌఢులట్లు
వర్తవాదమల్ సలుపుచు వదరుచుండు
కోటికొక దేమూలనోకోవిదుండు
జగములోనున్న నతని పెచ్చంగఁబోరు.
"మిత్ర ధర్మంబు శూన్యంబు ధాతిలోన
భ్రాత్రభావంబు మృగ్యంబు వసుధలోన
పుత్ర ధర్మంబు పూజ్యంబు పుడమిలోన
భ్రాతధర్మమ్ము శుష్కించు జగములోన
"తల్లిదండ్రుల దండించు తనయు
లుం దు
భర్తలను నిందఁజేసెడు భార్యలుండు
భార్యలను మోసగించెడు భర్తలుండు
కలుష నిలయంబుగానుండు కలియు
గంబు
"ఆస్తిక బుద్ధిపోవు మరియాదలవర్మము
రూపుమాయుటల్
నాస్తిక బుద్ధి పెచ్చుగురుపన్నను
శ్రద్ధయు లోపు భక్తికిన్
స్వస్తినినాతన ప్రభకు స్వస్తి పలిచెడు
కాలమయ్యెడిన్
విస్తుం గొరవాదరము నేలకు గోలకు
పచ్చు రూఢిగన్
సత్య ద్రౌపదీసంవాదమున'కులస్త్రీలుండి
వలసిన విధానము వ్రాయఁ బడినది శ్రీ
ధర్మము మృగ్యమగుచున్న నేఁడది యవ
శ్యమై యున్నది

"పనులనుఁజేయ బూనునెడ బానిసరైన
విభునాజ్ఞదాల్చియు
క్షిని దెలుంపగ మంత్రియులు' తియ్యని
భోజనముల్ ఘటించుచున్
నెనఁదగు మాతయై సుఖమునింపుగ
గూర్చెడి పట్ట "రంభ"యై
వనిత చరింపగా దగు నవారిత భక్తిని
దానశీలయై

వనితకు ప్రథమ భూషణము "అవారిత భక్తి నిదానశీలము". అది యలంకరించు కొని మైన చెప్పినటు చరింపఁదగును. "కాల్చేవు దాసీ కరణేవు మంత్రీ" ..... యిత్యాది నీతి శ్లోకమునకిది రసవదాఁత్రీ కృతి

"శయనోపవేశ్యా" యన్న సంస్కృత సూక్తికి కవీంద్రుడు "సుఖముగంబుగ గూర్చెడువట్ట 'రంభ'యై" యని తనిగించెను మాలముకంటె మోదావహమిది

వేశ్యయనుటకంటె రంభయనుట విశే షము సాధారణ రోగలంపటియై, 'పెలకు నాలైన నావేశ్యకంటె" నిత్యజవ్వనియై, [illegible]ఱుట కొంగొత్త దుమల బందించు [illegible]ధారాలాపులంబ నిరిత రంభ - యగు [illegible]గా 'కులస్త్రీని కమ్మనుట' కవనీ [illegible]

[illegible]ము మనిషికి పనికిరాదు ఉడు [illegible] చెల్ల[illegible]పము మెరయుత్తిన 'శాపము' [illegible]ర్మ[illegible] సహజురోషావేశుఁడగు భీమున కిట్టుపడిన[illegible]ను.

"మాటి [illegible]మంతటి చిల్లిసొచ్చియున్న కడవలోనున్న జలమెల్ల రాకునట్లు కోపమున కింత నందేని కూర్చియున్న పుణ్యపురుషుఁబు క్రమముగాఁ బోవుగాదె

కవితయ భారతమునందువలెనే యుండును 'యదిపళ్ళలు చక్కనిసామ్య మున వాయఁబడినవి

కవి శ్రీరామభట్టుగాన సీతాకళ్యాణ పట్టము పురోహరముగా నంధించినాఁడు.

"రాము యనంగఁబూసుత పరాసనదోః
యనిమాన పల్కునా
రామను నస్టె పిల్వరము రాముఁడనిట్టులె
మాటపల్కునా
రామ పటుంధరాసు తల రాగబలంబది
యెట్టిదో యహి
స్వామిని దైన పల్కునెలి భర్తకుదైన
వదించ నక్కయే"

భీష్ముడు లేని సేనను కవి విశేషముగా వివరించి వ్రాసినారు. నిస్సర్గసుజీయమిది

"పుష్పములు లేని ప్రోదు మాడ్కి
దేవతాపుండు లేని దివంబుమాడ్కి
చంద్ర బింబము లేని నక్షత్రగణము"

నొరిది నున్నదట.

దర్వహీనయైనవనితవలె, పద హీనమై క్రుంగెడి పద్మవలె, వాసనలేని పూవుతెరగు, వర్షములేని కొలమువలెనున్నది నివరకు 'కష్టమదనమింతగా లేని కావ్యమువలెనే' నున్నదట. భీష్ముని చరిత భారతమున ప్రముఖ ఘట్టము. ఆతనిమాటకు ప్రతుకం తయు ధారపోసిన అమరజీవి యతఁడు.

"పుట్టకోడ వచ్చినది భోగము.
భాగ్యము రాజ్యకోటికె
వుట్టున పిడనేర్చు నృపాలుఁడు
దేవ మొనంగి నట్టిన
మ్రాట్టువదంబు భీష్ముడు పర్యాప్తము
విక్రమార్జ దానినిన్
నెట్టెనటన్న నాతడు మనీషివరుండని
మెచ్చి చెల్లెదే"

ప్రసన్న భారతిలోని కథాపోషణ్యాసము కడుబరన పాదితము: తిక్కనగారి రత సమ సందర్శనిని తీయందినమల గురిసి తియతీపుల చిత్రమును పల్లవింప జేసినది.

భర్తను ఎడబాసిన కపోతి యిట్లనును:

"తృణమునకన్న మనసునకన్న నజువు
కన్న
గాలి కన్నను కడుఁగడు తేలికయగు
దుమ్మ "భర్తను బాసిన సుదతి", అట్టి
బడుకు నాకెల నిన్ చేరవత్తునాద"

"భర్తలేని సుదతి గాలికన్న కూడ తేలి కట. అందుకే అట్టి హేయమయిన బ్రతుకు నాకేల-నిన్ను చేరవత్తు నన్న యీ కపోతి మాటలకి కనులు చెమ్మగిలవు? ఏ గుండె తడికాదు

అన్నిటికంటె యీ గంధమున నర్వ శిరోదార్యమైన ఘట్టము "చిరకారి" మాతృ వియోగ

తల్లి యానవమానములు మోసి, కన్న పెంచినది. తండ్రియా బ్రహ్మోపదేశమిచ్చి నారు. తనుతనుగా కాలాని నిలుచుండు టకు నిదర్శనాధారభూతులు. కాని "తండ్రి- తన తల్లిని వధింపమన్నాడు. వధించిన నొక పాపము వధించకున్న మరియొక పాపము. ముందు నూయి, వెనుక గోయి ఈవ్యయీభావ సంచరణమున "చిరకారి" చిక్కి పోయినాడు, అట్టి హృదయ సంప న్న, యేకాపరునకి కూడ రాకూడదు. కాని అట్టి దానిచేతనే 'చిరకారి' చిరజీవి యైనాడు.

"తండ్రియానతినే ఉపదాటరాదు
కన్న తల్లిని వధింపంగ కరమురాదు
రెంటఁదోచక నడయాడుచుండినిట్టు
తప్పి పోవునో చల్లదిప్పు మాప్త"

"దాపు కన్నను మామిడిలుండ దకన్న
నీడ రసమునకన్న గోమృతమునకన్న
పెన్న కన్నను మృదులపై కన్నతల్లి
మనసు మధురమై లలితమై తనరు
కాదె"

"ధారణం బొనరించుకతన ధాతి
యనియు
ఘనన మిచ్చువించెని తా జననియనియు
నంగ నంధ్రసంఘన నమ్మయనియు
పిలువబడుచుండు పిల్లల పెంచుతల్లి
"కన్నతలి కన్నను మిన్న కానరాదు
తల్లి కంటను మంచిన తపమలేదు
తల్లి సర్వవిధముల నాధారమట్టి!

తల్లి లేకున్న శూన్యంబె యెల్ల జనకు"

ఈ విధముగ తల్లిని గూర్చి చింతిం చెను తిరిగి వాని మనసు తండ్రిని విడ లేదు. అతని యందును ప్రేమ జారలేదు. తండ్రియు తల్లివంటివాఁడె.

"శాప పువ్వుల నెప్పుడో జారవేయు
తరుపు లిచ్చుదో పలమిల తామువిడచు
పట్టి పట్టుల బట్టిన "పట్టి" యగల
ప్రియము పీడియుండదు 'తండ్రి'పృథ్వి
లోన"

లోజాజీయమున 'గోహితోపదేశ' పట్టమునలేచే ప్రసన్న భారతమునందును 'చిరకారి' ఘట్టము ప్రేమమయి ప్రహార న్నపరిచదనాశీలియై యలరారుచున్నది తి

"నాన్నా...నాన్నా...రిజల్టు వచ్చాయి

నాన్నా... నేను పరీక్షల్లో ఫస్టుక్లాసులో పాస్అయ్యాను" అంటూ ఉత్సాహంగా లోపలికి వస్తూ పలికాడు ప్రసాద్

"ఏమంటోనే...ఎంతమంది వార్తలిస్తుం వచ్చాయి నాన్నా... అవు" ఏమేమ్... అబ్బాయి పి. యు. సి. పరీక్షలో ఫస్టుక్లాసులో పాస్అయ్యాడే" అంటూ లోపలికి చూస్తూ ఉక్కిరి బిక్కిరి అవుతూ అరిచాడు రామనాథంగారు

"నిజంగానే...నా బంగారు అంటి ఫస్టు క్లాసులో నేపిటి, కాలేజీలోనే ఫస్టుస్టూడెంటు అనుకు టూనే ఉన్నాను. ఏంబాబూ... కాలేజీలో ఎవరు ఫస్టువచ్చింది ఇంకా తెలియలేదా? అంది కామేశ్వరమ్మగారు

"....అ... నీ గారాల కొడుకు కాలే జీలో నేమిటి మొత్తం యూనివర్శిటీలోనే ఫస్టువచ్చాడు" అన్నాడు రామనాథంగారు గర్వంగా

"ఏం...రాకూడదా ఏమిటి? పక్కే వాళ్ళ తాలూకువాళ్ళు తగలించుకొనిఉన్నారా యేమిటి?" అంది కామేశ్వరమ్మగారు

"అవ్వదానా... కొమ్ములు తగిలించు కున్నా, మెలిపిలుచుకున్నా ఈ రోజుల్లో ఏమీ పలువలేదు" అన్నాడు రామనాథం గారు బాధంగా.

పళ్ళాన్ని గా భర్తవంక చూసింది కామేశ్వరమ్మగారు "అవునే... ఎనభై రూపాయల ఉద్యోగానికి ఎమ్మ వాళ్ళు కూడా ఎగబడుతున్న రోజులివి ఎత్త కపోయినా ఈ రోజుల్లో ఏమీ పలువలేదే" అన్నాడు రామనాథంగారు.

"ఏ ఉద్యోగమని ఊరుకుంటుమా... ఇబ్బందో ఇబ్బందోపడి పైచదువులు చెప్పించుకోకుండా ఉంటుమా" అంది కామేశ్వరమ్మగారు

తన వట్టిపోతి తెలిసిన రామనాథంగారు ఏమీ సమాధానం చెప్పలేకపోయాడు సంభాషణను మార్చే ఉద్దేశంతో..."అది సరేగాని అబ్బాయి ఎలా మంచివార్త తీసుకువస్తే, నోరైనా తియ్యజెయ్యకా యేమిటి?" అన్నాడు రామనాథంగారు

"అయో నామత మండిపోనూ... ఉండండి ఇప్పుడే పటికబెల్లం తెస్తాను." అంటూ లోనికి వెళ్ళింది కామేశ్వరమ్మగారు

"నాన్నగారూ తర్వాత ఏకోర్సులో జేర మంటారు?" అన్నాడు ప్రసాద్.

"ఆలోచిస్తున్నాను" అన్నాడు రామనాథంగారు

"నేరైతే బి. యస్. సి. లో జేరాలను కుంటున్నాను." అన్నాడు ప్రసాద్

"సరేలే...ఆలోచించి నిర్ణయిద్దాంలే"

ఏరిన పిలుపులు

కె.ఆర్.కె. మోహన్

అన్నాడు రామనాథంగారు

"సరే... నేను బస్టాండు అల్లా ఉళ్ళోకి వెళ్ళి నలుగురు స్నేహితులనీ కలిసివస్తాను" అన్నాడు ప్రసాద్

"ఏమగో ఈ పటికబెల్లం నోట్లో వేసు కుని వెళ్ళు అంటూ తీసి గ్రహించింది కామేశ్వరమ్మగారు

"అల్లాగే" నంటూ పటికబెల్లం తీసుకు బయటకు వెళ్ళిపోయాడు ప్రసాద్

"అబ్బాయి ఏమిటంటున్నాడు?" అంటూ మాట కలిపింది కామేశ్వరమ్మగారు.

"ఏముంది... బి. యస్సీ లో జేరతా నంటున్నాడు. కాని బి. యస్ సి. అంటే మాటలా? జీతేటప్పుడు నాలుగువందల రూపాయలంటున్నారు. పైగా రేపు పట్టెనిమిదికి కాలేజీలు తెరుస్తారుట. ఏంటియాలో పాలు పోవడంలేదు." అన్నాడు రామనాథంగారు.

"ఎందుకోసం దిష్టిపడి చక్కగా చదువు కుంటున్న పిల్లవాడు తల తాకిట్టు వెట్టు యినా చదివించక తప్పతుందా?" అంది కామేశ్వరమ్మగారు

"ఎంత తలికగా చెప్పావు! తీసుకునే వాడుంటె తలమీటి మొత్తం నా శరీరమే తాకిట్టు వెడతాను పైగా ఈ నెలలోనే నీ పుట్టిన రోజులు కూడాను వాడికదుపు అవగలనేమోగాని నీవుడుపు అవలేనుగదా" అన్నాడు రామనాథంగారు బాధగా.

"ఎల్లాగూ నాపుట్టినరోజుకు అప్పుజేయాలి కదా దానితోపాటేవాడికదుపుకోసం కూడా చేయండి" అంది కామేశ్వరమ్మగారు.

"ఎంత సులువుగా చెప్పావు అప్పుచేయ మని! పోయిన సంవత్సరం నీపుట్టినరోజేనిన అప్పే ఇంకా తీరలేదే ఇప్పుడు ఇంకా ఎవరిస్తారు? పైగా నువ్వుతాను కూడా ఏమి టయ్యా ఈ కాన్పులు అని" అన్నాడు రామనాథంగారు ఆవేదనతో

"ఈటికోంటి...ఎవరో అంటారని మన పిల్లలు మనకి భారం అవుతారా?" అంది కామేశ్వరమ్మగారు నోరు నొక్కుకుంటూ.

"పిల్లలందుకు భారమవుతారే... అప్పు భారంతాని నేనూ ఏలాభాధికారిలో అయితే, ఇప్పుడున్న ఏడుగురు కాక మరొక పది హేడుమంది పిల్లలున్నా బాధపడే వాడిని కాదు. నాకొచ్చే మూడు వందలలోనూ నువ్వూ, నేనూ, అమ్మా, ఏడుగురు పిల్లలూ ప్లస్ వుట్టలోయే అప్పటమూ కలిసి ఎల్లా బతకడం, ఎల్లా బట్టకట్టడం- ఎల్లాపీళంద లికి చదువు సంధ్యలు చెప్పించడం" అన్నాడు రామనాథంగారు.

మాటిమాటికి ఏడుగురు పిల్లలని బాధ పడకండి అందులోఐదుగురుమగపిల్లలేకదా. దైవాను గహంవల్ల రేపు పుట్టే బిడ్డకూడా మగబిడ్డే కావచ్చును. అసలు బతకం పక్కాంకూడా నాకు మగబిడ్డలే ఎక్కువ మగ పిల్లలంటే స్థిరాస్తి కాదుకుండీ. వాళ్ళ [illegible] రేపు అడుతూ కన్ను తెరిచినకి వచ్చేదే కదా." అంది కామేశ్వరమ్మ గారు

"అయ్యో రామ. వాళ్ళు మగపిల్లలనేనే నాబాధ... ఆడపిల్లలైతే ఎలాగయినా ఓ అయ్య చేతిలో పెట్టాల్సిన వాళ్ళమే కనుక చదువు సరిగా చెప్పించినా, చెప్పించక పోయినా పర్వాలేదు కాని మగపిల్లల్ని బాగా చదువు చెప్పించి పైకితుపరాక పోతే నువ్వు స్థిరాస్తి అస్తి కాస్తాఅప్పులు కూర్చుంటుంటే" అన్నాడు రామనాథం గారు బాధపోకూడని చిరునవ్వులో.

"పోనుట....ఏమి పగలాగాబెట్టారు కనే దానిని నాకు బాధలేదు కాని మన్ను పీకు పట్టింది" అంటూ మూతి విరిచింది కామేశ్వరమ్మగారు

"ఓర్పులో నీవు సాటాత్తూ భూదేవివి ఏడుగురు పిల్లలుపుట్టి ఎనిమిదోవారు పుట్టి బోతున్నా ఇంకా నీరు శిగలమీద మోజు తీరలేదంటే నిజంగా నీరు పద్మశ్రీ బిరుదు యియ్యవచ్చు" అని హాస్యమాడాడు రామ నాథంగారు.

"పేరు పుణ్యముంటుంది తరవతరవకి ఏడుగురూ ఏనమండుగురూ అంటూ లెక్కి బెట్టకండి. నడుడికండికి నల్లరాయి పగలు తుందని మనడిస్తలకి చనదే దిష్టికోట్టు కుంటామా" అంది కామేశ్వరమ్మగారు బాధగా

"అదేంలేదు... కన్నందుకు బిడ్డలను ప్రయోజకులుగా చేయాలి. కన్నవారే తమకి అన్యాయం చేశారని బిడ్డలు బాధపడ కూడదు. ఓసారిఅలా పోయి అప్పులకోసం ప్రయత్నంచేసి వస్తాడు" అంటూ బయటకు నడిచాడు రామనాథంగారు.

2

ఆరోజు పోస్టుమన్ రామనాథంగారికి ఉత్తరం ఒకటి ఇచ్చి వెళ్ళాడు. అదిచదవ గానే తుప్పుకులిపోయారు రామనాథంగారు

"ఏదోఉత్తరం వచ్చినట్లుందే...ఎక్కడి నుంచండీ. అంటూ వివేశించింది కామేశ్వరమ్మగారు భర్తని చూస్తూనే కంగా రుగా "అయ్యో" అదేమిటండీ అల్లాఅన్నాడు అని అడిగింది.

రామనాథంగారు ఏమీమాట్లాడకుండా ఉత్తరం ఒకటి చేతికి ఇచ్చాడు. కంగారుగా ఆ ఉత్తరాన్ని పట్టుకుంటున్న చేతులతో అందుకని తరబడుతున్న పెదవులతో చదువుకాని "ఓయి...మీకు ఒంగారం గానూ... అమ్మాయి యింటికివస్తున్నానని శుభవార్త వాస్తే అల్లా ఆపయిపోయా రేమిటండీ" అంది కామేశ్వరమ్మగారు.

"ఇదేమైనా న్యాయంగా ఉందిటే! తొలి [illegible] ఎల్లాగూ మనకు తప్పదనుకో. కాని మరి చూలికి కూడా అమ్మాయిని మన నెత్తిమీదికి తోలితే నేనేమైపోవాలిచెప్పు. అన్నాడు రామ నాథంగారు బాధగా.

"అల్లుడుగారు వ్రాశారుకదండీ... పాపం వాళ్ళ ఉళ్ళో పురుడికి సదుపా యాలు సరిగాలేవని, లేకుంటే పంపిస్తారా

(మిగతా 4వ పేజీలో)

భావకవిత్వంలో శృంగార నాయిక- యెంకి

నవ్య కవిత్వంలో భావకవితానికి నాంది గాయకుడు గురజాడ, దాన్నం దుకుని గానం చేసినవాడు బసవరాజు. అయితే భావ కవిత్వానికి పరిణతి, రస సిద్ధి కలిగించినవాడు నండూరి. భావ కవిత్వంలోని శృంగార నాయికలో కృష్ణ శాస్త్రిగారి 'ఊర్వశి' బసిరాజుగారి 'శశి కళ', విశ్వనాథవారి 'కిన్నెర', నండూరి వారి 'యెంకి' పేర్కొనదగినవి

కృష్ణశాస్త్రిగారు 'ఊర్వశి'ని గురించి వ్రాస్తూ-

నీదు కన్నులలో అనంతాంబరపు
నీలి నీడలు కలవు- అంటూ ఒక కొత్త భావాన్ని అందిస్తే, బసిరాజుగారు తన 'శశికళ' కోసం ఒక చిన్న లోకాన్నే సృష్టించారు-

సూర్యలోకం తూర్పుదిశలో
చంద్రలోకం పశ్చిమ దిశలో
మధ్యలోకం ఒకటున్నాదే
ఆ లోకమేలే ఓన్నె రాజీవి
నువ్వే నువ్వే నువ్వేనే-అంటూ.

నండూరి వారి 'యెంకి' పిట్టపుంటి కంటె విలక్షణమైనది. అది పల్లెపడుచు జానపద కన్య 'యెంకి' నిర్మల ప్రేమకి అపారమైన భక్తి, విశ్వాసాలకి ప్రతీక 'యెంకి-నాయుడు బావ' అనే రెండు హృదయాల నాధారంగా రమణీయ గీతాల్ని రచించారు నండూరి

'గుండె గొంతిల్లో లోన
కొట్టాడుతాది
కూకుండ నీదురా
కూసింతసేపు-తా'యెంకి'ఆంధ్రదేశ

మున అవతరించింది.

జానపద బాణీలో వెలసిన శృంగార గీతాలు 'ఎంకిపాటలు, అయితేయీ పాటల మొదటో కొంత వరకు శృంగార రసము హద్దులో పరిమితముకాని తరువాతి పాట లలో తన ప్రణయానుభవాలని వెల్లడించి నట్లుగా నండూరివారే ఒప్పుకున్నారు.

అందుకె నండూరివారు- 'యెంకి నా ప్రేమరసానికాశ్రయము, నా శృంగార వాఙ్మయానకు విశ్రామస్థానము నా వలపు లకు నిధానము' అన్నారు.

'యెంకి' గళ్ళ పిరితో, సిగకొప్పుతో, నుదుట ఎర్రని బొట్టుతో అమాయకంగా సాహిత్యాన్నిస్తుంది మన ఎదుట. ఎంకి పలికిపడుచుకదా! అందుకే-ఆమె ప్రేమించిన వాడూ పల్లియుడే అతడే నాయుడు బావ. ఇరువురూ పల్లియులే కాబట్టి వారి ప్రేమకి పదేశాలు ఏటి ఒడ్డు, తోటలు, పచ్చిక బీళ్ళు మొదలైనవి ఎంకి నాయుడు బావల ప్రేమ అపారమైనది కాదు, అత్మ సంబంధమైనది 'యెంకి' నాయుడు బావకి ప్రేయసి మాత్రమే కాదు. అతని ఆరాధ్య దేవత అతని ప్రాణం అతని సర్వస్వము ఆమె అందుకే ఏ ఏటి ఒడునో ఒంటి లేగా కూర్చున్నవేళ 'యెంకి'పలికి [illegible] గూర్చి నాయుడుబావ అంటాడు.

'కన్నుగిలిపిస్తాది
నన్నుబులిపిస్తాది
దగ్గిరనకూకుంటె
అగ్గిలా సూస్తాది'

ఇలా బులిపినూ, వయ్యారాలొలికిస్తూ చేరువయిన 'యెంకి' నాయుడుబావ దగ్గి రగారాబోతే అగ్గిలా చూస్తుంది ఎందుకని? ఆమె ఎంత వళ్లి పడుచయినా ఆమెకి లోక జ్ఞానంవుంది. పెళ్ళి కానిదే చేరువైతే మన సమాజం సహించదు అందుకే ఆమె అలా కోపంగా చూస్తుంది. అయితే అది గ్రహి- చిన నాయుడుబావ సరదాగా-

'నీ కావరమేదనే-'అని ప్రశ్నిస్తే
'నీ నీడలోనే మేరకరతా-
నంటుంది అంతేకాకుండ
'నీతోటే వుంటాను-నాయుడుబావ
నీ మాటే యింటాను-నాయుడుబావ

అని తనకు గల అపారమైన నమ్మకాన్ని

పంతుల పాపాపద్మావతి

అనంతమైన ప్రేమ విశ్వాసాలని వెల్లడి చేస్తుంది. అలాంటి మగ్ధ మోహనమైన 'యెంకి'ని తన అదృష్టంగా భావించాడు నాయుడుబావ

'యెంకి'ని గూర్చి నాయుడుబావ హృద యంలో ఒక విశిష్ట స్థానముంది ఆమె దరిలేని వేళ ఆమెని గురించిన ఆలోచన లతో విరహంతో తియ్యగా కాలిపోతాడు నాయుడుబావ ఆతని దృష్టిలో అసలు స్త్రీలో 'యెంకి' లాంటి పిలలేదు అందుకే యెంకిపంటి పిల్ల లేదోయి లేదోయి యెంకి నా వొంటింక రాదోయి రాదోయి అంటాడు. ఎందువల్లనంటే 'యెంకి' సామాన్యమైనది కాదు ఆమ

'ఏదిమ పాడిందంటె
పాపాలు పోవాల
కతలు సెప్పిందంటె
కలకాల ముండాల'

అంతేకాదు

'రా సోరి యింటికైన
రంగుతెచ్చేపిల్ల
నా సొమ్ము నా గుండె
నమిలి మింగినపిల్ల-అని యెంకిపట్ల తన హృదయంలో దాగని స్థానా న్నిస్తాడు నాయుడుబావ

పూదోటలో 'యెంకి'వి గూర్చి ఆలో చిస్తూ ఏమంటాడో చూడండి-

'పూలతో నియ్యాలు
పూలతో కియ్యాలు
మానల్లె నన్నుంచి
తానె పూవానేమో!

తాను మానుఅట 'యెంకి' అతనిమృద ఉంగుంటి వికసించిన పూవు. ఎంతటి కమనీయ భావన!

'యెంకి' నాయుడుబావలు కొంతకాలం కలిసి నియలుగా వున్నా తరువాత దంప తులవుతారు. కార్యాధర్మలయ్యాక నాయుడు బావ ఎక్కడికో వెళ్లి వస్తానన్న మాట రాలేకపోతే ఆమె ఎంతో బాధ పడుతుంది. అందుకే-

'దూరాన నారాజు
తేరాయిదాటో
దూరోజు నొస్తాన
ఏరాం పాలో' అని విరహంతో

విచారగ్రస్త అవుతుంది.

'యెంకి' ఏపని చేస్తున్నా, ఎలాటి స్థితిలోవున్నా నాయుడుబావను గూర్చిన తలంపే. ఇట్లా అర్థంయిందు కూర్చుని తల దువ్వుకునే వేళకూడా అతన్నిగురించే ఆలోచిస్తుంది -

'అద్దములో సూత్తుంటె
అదియేటో ఓలమ్మ!
నా యెనుక యెవరోను
నవ్వి నట్టుంటాదె-' అంటుంది అలా

యింట్లో పనిపాటలు చేసేవేళకూడా ఆమె మనసు అతని రాకకోసమే పరితపిస్తూం టుంది. ఏ అలికిడి విన్నా, ఏ శబ్దమైనా తన బావే వచ్చాడేమో! అనుకొని ఆశగా ఎదురుచూస్తుంది.

'నీమ సిటుకనగానే
నెవరి పోతది మనసు-' అంటుంది

అతను లేనివేళ కన్నుని కలలతో మందు గరపిన రోజుల జ్ఞాపకాలను నెమరు వేసు కుంటూ గడుపుతుంది!

అయితే కేవలం యింట్లో మాత్రమే కాదు ప్రశాంత పర్యతిలో చల్లదనం తన చల్లని కిరణాలతో వెన్నెలను వెదజల్లేవేళ, పిలగాలులు మెల్లగా వీస్తున్న వేళ, ఏటి ఒడ్డున యినుకి తిన్నెపై కూర్చుంటే తన బావ దరి లేనందుకు, అంతటి సుందర సమయం వృధాగా గడచి పోతున్నం దుకు విరహంతో పరితపిస్తుంది-

'యెలుతురంతా మింగి
యేరునెమరేసింది
యెన్నెలల సొగసంత
యేటిపాలేసుకరు-' అనివాపోతుంది

'యెంకి' నాయుడుబావలు భావకవి త్వంలో అందుకా జానపద గేయకవి త్వంలో వెలసిన శృంగార నాయికా నాయ కులు. అందుకే యీ పాటలు ఎందరికో ప్రభావితం చేశాయి. కొంతమంది యీ పాటలవల్ల తెలుగు సాహిత్యం పాడయింది అని ఆక్షేపించినా అది వాస్తవం కాదనే చెప్పాలి ఈ పాటలవల్ల సాహిత్యం కుంకో మెట్టుపైకి నడిచిందనే చెప్పాలి. తరువాత యీ పాటలను శ్రీ ద్వారం వేంకటస్వామి నాయుడుగారు పయోనీర్‌ద్వారా వాయించి వినిపించారు ఘంటసాలవారి రికార్డులుగా విడుదల చేశారు ఈ పాటల సరళతతో తరువాత చాలా రకాల పాటలువెలువడ్డాయి 'లచ్చి పాటలు' 'బంగారిమామ' పాటలు లాంటివి వెలువడ్డాయి అయినా 'యెంకి పాటలు' పొందినంత ప్రజాదరణ వీటికి లభించలేదు

'యెంకి నాయుడుబావ లెవ్వరని ప్రశ్నిస్తే, నండూరి వారి సమాధానం చూడండి-

'యెంకెవ్వరని లోక
మెవుడైన కడిపితే
యెలుగు నీడలవెవు
యేలు సూపింతు-!

యెంకి నాయుడుబావలు వెలుగు నీడల వంటివారు. జీవితంలో కష్టసుఖాలు, బాధ లనుభవాలను సమంగా పంచుకునే ప్రేమికు

(మిగతా 4వ పేజీలో)

గొంతుక బాధ?

సైఫాయిడ్
న

మారిన విలువలు

(8వ పేజీ తరువాయి)

యేమిటి?" అంది కామేశ్వరమ్మగారు.

"మరే...ఆఊళ్ళో ఎవరూ పురుష్ల పోసుకోవడంలేదు కాబోలు అంత నదుపాయాలు లేవని వంపదలుచుకున్నవాడు ఆ చేత్తోటే పైకంకూడా వంపలేకపోయాడూ?" అన్నాడు రామనాథంగారు కసిగా.

"హావ్వ... అపవిత్ర" పురిటిఖర్చుల కని ఆయన దబ్బిస్తే మాతరమనం తీసుకుంటామా... ఎవరేనా వింటే నవ్విపోతారు అంది కామేశ్వరమ్మగారు నోరు నొక్కుకుంటూ.

అంతలో ప్రకాశ్ ప్రవేశించాడు. అవుడే కాలేజీ నుంచి వస్తు "నాన్నగారూ... కాలేజీలు తెరచి పది రోజులైంది ఫస్టు క్లాసు స్టూడెంటుని కనుక నాకు సీటు రిజర్వు చేసి ఉంచారు, ఇంకా నాలుగు రోజులలో జీతం కట్టకపోతే వేరుకొట్టేస్తారు అన్నాడు దిగులుగా.

రామనాథం గారు ఏమీ సమాధానం చెప్పకుండా "బాబూ ఈ ఉత్తరం చదువుకో" అంటూ అబ్బుడు దగ్గర్నుంచివచ్చిన ఉత్తరాన్ని కొడుకు చేతికి ఇచ్చాడు.

అదిచదివి ప్రకాశ్ "అయితేఅక్కయ్య కూడా పురిటికి ఇక్కడికే వస్తుందన్న మాట" అన్నాడు.

"అవును బాబూ ... ఈ నెలలోనే మీ అమ్మకి పురిటి రోజులు. ఆ ఖర్చేచూడనా, అక్క పురిటి ఖర్చే చూడనా, నీ జీతమే కట్టనా..... నా కేమీ పాలుపోదం లేదు. అన్నాడు రామనాథం గారు అమితమైన దిగులుతో.

అయితే... నాన్నగారూ" అంటూ ఏదో చెప్పబోయాడు ప్రకాశ్.

"నీ చదువుగురించి ఆందోళన పడకు బాబూ... నా శక్తివంచనలేకుండా ప్రయత్నం చేస్తున్నాను" అని భరోసా ఇచ్చాడు రామనాథంగారు.

3

రామనాథంగారి అమ్మాయి సు బ్బా యమ్మ పురిటికి వచ్చింది. అల్లుడు వెంకట్రావు ఆమెను ఆస్పత్రిలో చేర్పించి పురుడు పోయించాడు.

ఆరోజు సాయంత్రం రామనాథంగారు వాడ్లో కలువు మొక్కలు పీకుతున్నారు. అప్పుడే ఆస్పత్రి నుంచి వెంకట్రావు వచ్చాడు.

అల్లుని చూడగానే రామనాథంగారు "ఏం బాబూ" అమ్మాయిని ఎప్పుడు డిశ్చార్జి చేస్తారు?" అని అడిగాడు.

"మరొక వారం పడుతుందండీ. ఇంక పిల్లలు పుట్టకుండా స్టెరిలైజేషన్ ఆపరేషన్ కూడా చేయించేశాము." అన్నాడు వెంకట్రావు. రామనాథంగారు. నిర్ఘాంతపోయారు. కాంచేం శెవ్వరిల్లుకుని "ఏమిటి బాబూ" ఇద్దరు పిల్లలతో చేసా?" అని అడిగాడు. "చదువుకుంటుండీ...ఒక అబ్బాయి, ఒక అమ్మాయి పిల్లల్ని కనగానే సరిపోదు. వాళ్ళని పెంచి పెద్దచేయాలికదా" అని అన్నాడు వెంకట్రావు.

ఆ మాట నూటిగా తగలడంతో, మారు మాట్లాడక నోరు మూసుకుని, ము ఖం మాడ్చుకునికూర్చున్నారు రామనాథంగారు. "ఏమండోయ్...మీరు, అల్లుడుగారు సావిట్లోకి రండి? కాఫీ తెస్తున్నాను", అని కేక పెట్టింది కామేశ్వరమ్మగారు.

రామనాథంగారు పని ఆపి చే తు లు కడుక్కుని సావిట్లోకి వచ్చారు. వెనకాలే వెంకట్రావు కూడా వచ్చాడు.

కామేశ్వరమ్మగారు సావిట్లోకి కాఫీతీసుకుని వచ్చింది.

రామనాథంగారు కాఫీ తీసుకుంటూ "విన్నాలా...అమ్మాయి ఇంక పిల్లల గర్భనుకుని ఆపరేషన్ చేయించుకుందిట."

"అయ్యో...అయ్యో...దానికి ఇదేమి పాడుబుద్ధి పుట్టిందండీ" అంటూ వాపోయింది కామేశ్వరమ్మగారు.

"ఏం చేస్తాం చెప్పండి. క్రిందటి సారి పురుడే కష్టమయింది. ఈసారి మొదట్నుంచీ మందులూ అవీ ఇవ్విస్తూ వచ్చాం. భగవంతుడి దయవల్ల ఈసారి సవ్యంగానే గడిచింది. ఆందోళనతో అనుక్షణం బ్రతికిన్నరడంకన్న ప్రత్యక్ష నరకం ఏమి ఉంటుంది చెప్పండి." అన్నాడు వెంకట్రావు. "కన్నతల్లిని, కనీసం నాతో ఒక్క మాటన్నా చెప్పలేదు అమ్మాయి. అంత కానిదానినైపోయానా"అంది కామేశ్వరమ్మగారు నిష్ఠూరంగా."ఏమి చెప్పంది చెప్పండి. చెప్పేఅనవసరమైన రాద్ధాంతమే కదా" అన్నాడు వెంకట్రావు

"ఏమోలెండి బాబూ ... ఎప్పుడైతే మీభార్య అయిందో మీ ఇష్టం. అవిడఇష్టం. మధ్య మా ఇష్టాఇష్టాల మాట ఏముంది" అంటూ ముఖం ముడుచుకుని లోపలికి వెళ్ళిపోయింది కామేశ్వరమ్మగారు.

"మానుగారూ...మిమ్మల్ని అంటున్నాననుకోకండి ఏడుగురు బిడ్డలున్న వారు మీరు రేపో మాపో ఎనిమిదో బిడ్డకి తండ్రి కాబోతున్నారు. సంసారంలోని సాధక బాధకాలు బాగా తెలిసిన మీరే మా నిర్ణయాన్ని హర్షించకపోతే నేనేం చెప్పగలుగుతాను" అన్నాడు వెంకట్రావు కొంచెం బాధగా.

"హర్షించకపోవడం కాదు బాబూ... ఈ ఆపరేషన్లు చేయించుకున్న వాళ్ళకి రకరకాల కొత్త రోగాలు వస్తున్నాయని వింటూంటే ధైర్యంగా ఎల్లా చేయించగలగడం?" అన్నాడు రామనాథంగారు.

"ఒక కొత్త మార్పు వచ్చినప్పుడల్లా ప్రజలలో మొదట్లో దానిని గురించి అనేక మైన భయాలుపుట్టి ఎన్నెన్నో పు కా ర్లు వెలువడుతాయి. ఇంగ్లండు వంటి దేశంలోనే రైళ్లు వచ్చిన కొత్తల్లో అవి దయ్యాల చేష్టలని భయపడేవారట" అన్నాడు వెంకట్రావు. "అవన్నీ సరే ననుకో. భగవేదే అనుకుంటున్నాను." అంది కామేశ్వరమ్మగారు.

"నిజమేకాని ఆ రోజుల్లో ఈ అవసరం అన్నారు రామనాథంగారు "అక్కడే మీరు పొరబడుతున్నారు సంతానసనిరోధ మన్నది ప్రకృతిలోనే ఉంది. పాము చూడండి. వేలకొద్దీ గ్రుడ్లను పెట్టినా, అందులో ఒకటి, రెండు మినహా అన్నీ తనే తినేస్తుంది. గండుపిల్లి తనకి పుట్టిన వాటినే అయినా, పిల్లిపిల్లల్ని చంపేస్తుంది. అసలు నిజానికి జంతువులలో కామవాంఛ కేవలం ఒక ప్రత్యేక ఋతువులో మాత్రమే పరిమితమై ఉంటుంది. ఇంతెందుకు... ఇందాక మీరు దొడ్లో కలువు మొక్కలను పీకుతున్నారు ఎందుకు? మీరు కావాలనుకున్న మొక్కలను చక్కగా పెంచాలనే కదా, అల్లాగే మనం కనే బిడ్డలని కూడా చక్కగా పెంచి పైకి తీసుకురావలసిన బాధ్యత మన మీద ఉందికదా. పదిమందిని కని, ఎందుకుపట్టాలూరాలని బాధపడేటట్లు పెంచడముకంటె, సంతానాన్ని ఇద్దరు ముగ్గురులో పరిమితం చేసుకుని వాళ్ళపు ప్రయోజకులుగా చే య డం మంచిది కాదూ?" అన్నాడు వెంకట్రావు ఆవేశంగా

"నీవు చెప్పినవన్నీ బాగానే ఉన్నాయి కాని అసలు ఈ ఆపరేషన్ లేకుండా సంతానాన్ని క్రమబద్ధం చేసుకునే మార్గాలు లేవా?" అని అడిగాడు రామనాథంగారు ఆసక్తితో "ఎందుకు లేవూ. అసలు మన దేశంలో పూర్వకాలంలో ప్రజలు వాత్సాయన కామసూత్రాలవంటి వాటిని శ్రద్ధగా చదివి ఆ విధంగా ఆచరించేవారు అవి వ్యక్తులకు మనో నిగ్రహం అలవరచి క్రమబద్ధమైన సంతానాన్ని కలిగించేవిగాచేసేవి ఈనాటి ప్రజలకు నిగ్రహం అనే మాటకు అర్థం కూడా తెలియనందువల్ల తప్పని సరిగా ఇతర మార్గాలు అవలంబించాలి. "నిరోధ్‌లు", "లూప్‌లు" వంటి అనేక ఇతర సాధనాలున్నాయి. వీటిని గురించి మీరు ఏవైద్యుని అడిగినా ఆయన ఉచిత సలహా ఇస్తాడు." అన్నాడు వెంకట్రావు ఆనందంతో.

"బాబూ...వయస్సుకు చిన్నవాడివైనా ఎన్నో పెద్ద విషయాలు నేర్చుకున్నావు." అని అభినందించాడు రామనాథంగారు.

"నేనూ మొదట్లో సంతాన నిరోధానికి వ్యతిరేకినే కాని మీ అమ్మాయి ఆరోగ్యం విషయం చూసినా. నాఆర్జననిబట్టి భవిష్యత్తును అంచనావేసుకున్నా, ఇద్దరు పిల్లలు చాలని తృప్తిపడ్డాము. నేనే ఆపరేషన్ చేయించుకోవాలనుకున్నా కాని అందుకు మీఅమ్మాయి ఒప్పుకోక తానే చేయించుకుంటానంది. ఎందుకంటే. ఏకారణం చేతనైనా తాను అకాలంలో మృతిచెందితే, నేను మళ్ళీపెళ్ళి చేసుకుంటే, ఆమె నామూలంగా సంతానహీన కాకూడదనే ఉద్దేశంతో అల్లా చేసింది". అన్నాడు వెంకట్రావు.

"నిన్ను పెళ్ళిచేసుకోవడం [illegible] కలది మా అమ్మాయి!" అని ఆ శ్చ ర్య పోయారు రామనాథంగారు.

"నేను ఘళ్ళి ఆస్పత్రికి పోయివస్తా. మీ పల్లెటూళ్లో ఈ ఆపరేషన్ సదుపాయాలు లేవనే ఇక్కడపురుడుపోయించాను"అంటూ లేచాడు వెంకట్రావు.

"మంచిది పోయిరాబాబూ" అన్నాడు రామనాథంగారు.

* * *

వెంకట్రావు చెప్పిన విషయాలన్నీ రామనాథంగారి మదిలో మెదులుతూ, కొత్తకొత్త ఆలోచనలని రేపుతున్నాయి. ఆయన ఆ విషయాలన్నీ భార్యతో చెప్పారు ఎప్పుడూ లేనివిధంగా ఆమెలో కూడా కొత్త కొత్త వింత ఆలోచనలు రాసాగాయి.

ఆ రోజు రామనాథంగారు కంగారుగా ఇంట్లోకి ప్రవేశించారు. వస్తూనే"ఇదుగో... ఏమేయ్... నిన్నే ... ... ఎ క్క డ వున్నావు" అ ం టూ అరుచుకుంటూ వచ్చారు.

" ఏమి జరిగిందండీ! " అంటూ కంగారుగా ప్రవేశించింది కామేశ్వరమ్మగారు.

"మన ప్రకాశ్‌ని పోలీసులు అరెస్టు చేసి తీసుకుపోయారు" అంటూ రొ ప్పు తూ చెప్పాడు రామనాథంగారు.

"ఇదేమి అన్యాయమండీ..... ఎవ్వరి జోలికి పోనివాడిని పోలీసులు అ రెస్టు చేయడమేమిటండీ" అంటూ కుప్ప కూలిపోయింది కామేశ్వరమ్మగారు.

"ఏమండీ... ఎంత ప్రయత్నించినా వాడి కాలేజీ జీతానికి వైకం సమకూర్చలేక పోయానుకదా. దాంతో ఈ యేడు చదువుపోయిందాయిరి. దానితో మనిషి నిరాశ చెందాడు కాలేజీ వి ద్యా ర్థు లు ఎందుకో నమ్మె చేస్తుంటే, వీడు దానికి నాయకత్వం వహించాడుట. నమ్మెచేసే విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు వచ్చేసరికి గొడవ ప్రారంభమైంది.నాయకులందర్ని వీడితో సహా అరెస్టు చే శా రు" అని జరిగింది చెప్పారు రామనాథంగారు.

"మనంఏదోవిధంగా కాలేజీలో చేర్పించి ఉంటే ఈ సంఘటన జరిగి ఉండేది కాదు". అని నొచ్చుకుంది ఆవిడ.

"ఏడుగురు సంతానం ఉన్న వాళ్ళం మనమేమి చెప్పిస్తామే ఏ ఇద్దరో ముగ్గురో అయితే ఎంత చదువైనా చెప్పించవచ్చు ఆ అదృష్టం మనకి లేదు". అంటూ బాపోయారు రామనాథం గారు

"ఇదంతా చూస్తుంటే అమ్మాయి మంచి పనే చేసింది అనిపిస్తోంది. ఈసారి నేను తప్పక ఆపరేషన్ చేయించుకుంటాను అంది కామేశ్వరమ్మ గారు".

"అంటే నీకుజ్ఞానోదయం అయిందన్న మాట. అందుకు నిన్ను అభినందిస్తున్నాను" అన్నారు రామనాథంగారు సంతోషంతో.

"ఇందులో అభినందించడానికి ఏముంది కాకపోతే ఈ పని మనం ఏ ఇద్దరు ముగ్గురు తర్వాత చేసి ఉంటే ఎంత బాగుండేది అనుకుంటున్నాను." అంది కామేశ్వరమ్మగారు.

"నిజమేకాని ఆ రోజుల్లో ఈ అవసరం అంతగాలేదు. ఈ విషయాలు ఎవరికీ సరిగ్గా తెలియవు. ఇప్పుడున్నన్ని సౌ క ర్యాలూలేవు. కానీలే, ఇప్పటికైనా మనకి అల్లుడూ, అమ్మాయిల ధర్మమా అని కనువిప్పు కలిగింది" అన్నాడు రామనాథం గారు.

"దానికేం లెండి. కాని మనప్రకాశ్ విషయమే చాలా బాధ పడ్తున్నాను." అంది కామేశ్వరమ్మగారు. కళ్ళు తు డు చుకుంటూ.

"ఎందుకు? అరెస్టయినందుకా? మరేం పర్వాలేదు. కాసేపు రిమాండులో ఉంచి సాయంత్రంలోపల విడుదల చేస్తారు" అన్నారు రామనాథంగారు.

"అది కాదండీ, వాడి చదువు విషయం నా పుస్తెల కాదు అమ్మైనా సరే వాడికి చదువు చెప్పించండి. పనుపు కొమ్మైనా మాంగల్యంగా భావించుకుంటాను. నా మాంగల్యం బిడ్డల భవిష్యత్తుకి ఉపయోగపడడంకంటె కాపలసిందేమి ఉంటుంది" అంది కామేశ్వరమ్మగారు ఆవేశంగా.

"తల్లి హృదయాన్ని అర్థం చేసుకోడం ఎవరితరం? నేను మళ్ళీ గట్టి ప్రయత్నం చేస్తాను. అదీ ఫలించకపోతే నీవు చెప్పినట్లే చేస్తాను. వెళ్ళి, వాడిని విడిపించుకు వస్తాను" అన్నారు రామనాథంగారు గాద్గదిక కంఠంతో.

ఆ క్షణంతో వారిద్దరి ముఖంలోనూ ఒక కొత్త వింత కాంతి ప్రకాశింపజొచ్చింది. ఆనందంతో తడబడుతున్న అడుగులతో బయటకు వెళ్ళారు రామనాథంగారు.

పోటీకి పంపని కథ

అది వినేసరికి మూర్తి గుండె జల్లుమంది. పణుకుతున్న చేతులతో సంతకం చేసి టెలిగ్రాం తీసుకున్నాడు

టెలిగ్రాం చిందాడు అందులో,

"యువర్ ఫాదర్ సీరియస్. కమ్ ఇమిడియట్లీ"

'రాధ'

అని ఉంది.

అది చదివిన మూర్తి మనస్సంతాగందరగోళంగా అయింది. స్థిరంగా దేనిమీద మనసు లగ్నంచేయలేకపోతున్నాడు తేరుకొని గది తాళంతీసి బ్యాగులో బట్టలు సర్దుకొని ఊరికి బయలుదేరాడు.

తన ఊరికివెళ్ళే బస్సులో కూర్చొన్నాడే గాని తన చుట్టు పక్కల పరిస్థితిని పట్టించుకోక తన తండ్రిగురించి ఆలోచించసాగాడు మూర్తి.

బస్సుకదలి తన గమ్యస్థానంవైపు పరిగెత్తింది

'నేను చిన్నప్పటినుండి నాన్న చేతుల్లోనే పెరిగా. అతి గారాబంగా పెరిగా. తల్లిలేనిలోటును నాన్న నాకు తీర్చాడు.తన ఊళ్ళో పెద్ద చదువులులేకున్నా తాను సిటీలో చదువుకుంటానని మారాంచేసి నాన్నను ఒప్పించి తానుసిటీలోచదివాడు డిగ్రీపొందితానిప్పుడు ఉద్యోగం చేస్తున్నాడు. పల్లె వాసం అలవాటుపడిన నాన్న, తనవద్ద ఉండమని ఎంత బ్రతిమాలినా వినక ఆ పల్లెటూర్లోనే ఉన్నాడు. తాను తనపద్దలేననే బెంగతోనే తన ఆరోగ్యం పాడుచేసుకొని పుంటాడునాన్న. హఠం పిచ్చినాన్న ఎంత మంచివాడు. పరుల కష్టాలనుచూచి ఏదో కొంత సహాయంచేసే వెన్నలాటి హృదయం కర్తవ్యపులకునైతం కష్టాలోస్తే చూచిఉండలేక సహాయంచేసే మంచిమనసు నాన్నది. అటువంటి నాన్న ఇప్పుడు బాలా సీరియసుగావున్నాడు. భగవంతుడా మానాన్నను కాపాడు తండ్రీ!

తెగిన గాలిపటంలా మూర్తి మనస్సులో ఆలోచనలు చెలరేగాయి.

బస్సు కుదుపుతో ఆలోచన పరంపరలనుండి ఆవలపడ్డాడు మూర్తి. వో సారి చుట్టు పరిశీలించాడు. తన ఊరువచ్చింది. వెంటనే లేచి బ్యాగు చేతబట్టి బస్సు దిగి వడివడిగా ఇ ం టి వై పు అడుగులేసాడు మూర్తి.

వేగంగా కొట్టుకుంటున్న గుండెను వోచేత వొత్తిపెట్టి తన ఇంటి ఆవరణలోకి అడుగు పెట్టాడు మూర్తి.

ఓ మూలనుంచి,

"బావా"

అని పిలిచింది.

మూర్తి అటువైపు చూచాడు.

పొన్నచెట్టు నీడన కూ ర్చొ ని వు ం ది రాధ.

మూర్తి రాధ దగ్గరగా వెళ్ళాడు

"ఇక్కడేం చేస్తున్నావు రాధ."

"వల్లగాలికి కూర్చున్నాను బావా, ఇలా నువ్వుకూడా కూర్చో."

"లోపల నాన్న....."

"ముందు ఇలా కూర్చో బావా. అన్ని మాట్లాడుకుందాం"

మూర్తి కింద కూర్చొంటు

"నాన్నకెలా వుంది రాధ."

రాధ ఆశ్చర్యంతో:

"నాన్న కేమిటి? ఎలావుండటమేమిటి? వీయైందని"

ప్రశ్నించింది మూర్తిని

ఇదివిన్న మూర్తి ఉలిక్కి పడ్డాడు

"అదేమిటి అలా అంటావు. సీరియస్‌గా వుందని నాకు టెలిగ్రాం ఇచ్చారుకదా!"

అది విన్న రాధ పగలబడి నవ్వు సాగింది,

అదిచూసి మూర్తి జీజాంతిపోయాడు

"అవు వీమిట ఆ టెచ్చినవ్వు"

కోపంగా ప్రశ్నించాడు మూర్తి

అతి కష్టంగా నవ్వు ఆపుకొంది రాధ అప్పటివరకు కళకళలాడిన రాధ మోహం కళావిహీనం అయింది

"బావా ఆ పని నేనే చేసా. ఎందుకు తెలుసా. నీ ఎదబాటు నాకు ఇకమీదట కలుగొద్దని. అందుకనువ్వు సాయంచేస్తే పని ఆశించా బావ. మామయ్యకు ఏంజరగలేదు.కానినాకే ఆపదరాబోతుందిమామయ్య వేరే వరునికిఇచ్చి నాకు వివాహంచేయాలని సంకల్పించి వరుణ్ణికోసంవేరే ఊరువెళ్ళాడు అది విన్న నేను ఎంతోనరకయాతన అనుభవించాను నువ్వుకూడ నన్నువివాహంచేసుకొంటానని అన్నావు.

మరి మామయ్యనాకు వేరే సంబంధం. ఎందుకు వెతకాలి, నన్ను చేసుకోవా?"

రాధ కండ్లనుంచి నీళ్ళు వర్షించాయి

మూ ర్తి చిరునవ్వునవ్విన్న.

"రాధా నువ్వు తప్పుగా వినిపుంటావు నాన్నగారు మన వివాహానికి వొప్పుకొన్నారుగా. మళ్లా మనసెందుకుమార్చుకొంటారు. అంతా నీ భ్రమగాని వేరొకటిలేదు అనవసరంగా ఇవాళనాపని చెడగొట్టావు".

"అవునులే. ఇక్కడ పీకలమీదికి వస్తుంటె. నీకెప్పుడూ పనిగోలే".

కోపంగాఅని రుసరుసలాడుతూ లోపలికి వెళ్ళింది రాధ

మూ ర్తి లేచి లోపలికి వెళ్ళాడు.

రాధ ఇచ్చిన కాఫీ అందుకుని తాగ సాగాడు మూ ర్తి. ఇంతలో అవతల కిటకిర్రుమని చెప్పులచప్పుడు అయింది

లోనికిపరంధామయ్యవచ్చాడు.కొడుకును చూసి ఆశ్చర్యంతో.

"ఏంరా క్షేమమేనా? అవునూ! వేళగాని వేళవచ్చావేంరా"?

"ఇదంతా మీ పేనకోడలి ఘనకార్యం నాన్నా" అంటు అంతా చెప్పాడు రాధ సిగ్గుతో తలవంచుకొంది.

"ఏమ్మాబాధ్ధ్ధ్ధ్ జమేనా?నిన్ననేను మునపటి మాట్లాడుతుంటే చెప్పిన్నవేకుంటా నువ్వుతప్పుగా విన్నావురాధ అమునలయ్య బిడ్డ అదే రాధారాణికి సంబంధం కూడటానికి పక్కూరువెళ్ళొచ్చాము,నాకొడుకుండగా నీకు వేరేసంబంధం ఏలా చూస్తా నమ్మ".

అంటూ పెరట్లోకి వెళ్ళిపోయారు పరంధామయ్య

"చూశావా రాధ తప్పుగావిని. ఎంత పెద్ద అంచనా వేసుకొన్నాము ఇవ్వాళ నా మనసు ఎంత బాధపెట్టావురాధ. ఇంతా నా గుండెలో దడ తగ్గలేదు చూడు రాధ."

చిలిపిగా అన్నాడు మూ ర్తి.

"క్షమించు బావ

అంటు మూ ర్తి పాదాలవైపాలబోయింది రాధను వారించి,

"ఏందుకురాధ మనలోమనకు ఈ క్షమార్పణలు. మనసులు కలిసిన తర్వాత కూడా ఇవన్ని ఎందుకు".

అదివిన్న రాధ ఆనందంగా మూ ర్తి గుండెలపై వాలిపోయింది.

* * *

"ఆ...ఆ ఆపండి ఇక చదవకండి. ఏమిటండి ఇది మీ అనుభవాన్ని ఈ కథ తీరుగా వ్రాస్తున్నారా. అయినా నేను మీ పాదాలమీద వాలబోయానా ఏమిటండి ఈ మాటకం మీరే కదండి నాదగ్గరగావచ్చి నన్ను..."

ఇంత చప్పలక గిగ్గుతో మొగ్గలాతలొంచుకొంది రాజ్యం.

"రాజ్యం ఆ నువ్వాన్ని కొంచెంమార్చి వ్రాస్తూవాస్తేనే బావుంటుంది. వాస్తవాన్ని ఉన్నదున్నట్టు వాస్తే చదివేవారికి నచ్చదు."

"అబ్బో ఇదోకటా"

"అదిసరే రాజ్యం ఇంతకి ఈకథకు ఏంపేరు పెట్టమంటావు?"

"నా తలకాయ ఇదోకథ దీనికో పేరుటా"

మూతి తిప్పుతూ

"పిలు అలాఅనకు రాజ్యం నువ్వుపెట్టి తీరాలి" అన్నాడు అనునయంగా

"అయ్యయ్యో! ఈకథ తలతోకలేమీ దీనికి పేరేమిటండీ"

"అలా అనకురాజ్యం ప్లీజునువ్వుపెట్టి తీరాలి"

బ్రతిమలాడు తున్నట్టుగా అడిగాడు.

అబ్బబ్బ చెప్పేంతవరకు నన్ను విడిచి పెట్టలేరా ఏమిటి?

సరే, అ...కరెక్టు దీనికి పీనోటినుండి వెలువడిన అదే అది 'పోటీకి పంపనికథ' అని పేరుపెట్టండి చాలాబాగుంటుంది"

"అవును రాజ్యం చాలాబాగుంటుంది ఇంతమంచి పేరు చెప్పినందుకు నీకు ఏం ప్రైజంచేసను ఇవ్వమంటావు"

సంతోషంగా అడిగాడు.

ఇది విని వెటకారంగా.

అయ్యోరాత. మీరు నాకు ఇంకా ప్రైజు చేసన్ను ఇస్తారా. పద్దులెండి ఇచ్చారుగా ఇదిపరకే ఆ...మీతో బాతాఖాని కొట్టుకుంటు కూర్చుంటె అవతల పిల్లలుస్కూలు నుండి వచ్చేవేళ అవుతుంది పచ్చీరాగానే పిల్లలు ఆకలిఆకలి అని ఆవురుమంటు గోలచేస్తారు. వాళ్ళురాకమునుపే టిఫినుచేసి పెడుతా" అంది

"అయ్యో రాజ్యం కొంచెం కూర్చో"

"అబ్బ ఏమిటండి మీగోల. మీవాలకం చూస్తుంటె ఇవాళ సైంట్రూంటి హాస్పిటలుకు వెళ్ళారా ఏమిటి"

"ముందు నువ్వు కూర్చో రాజ్యం"

"వో మీరు బలేమొండివారే. మీరు ఇంతలో నో కథ వ్రాస్తుండండి ఇంతలో నేను వేడివేడి ఉప్మా తయారుచేసి తీసుకొస్తా."

అంటులోపలికి హుషారుగా వెళ్ళింది రాజ్యం.

నెల్లుట్ల శేషగిరిరావు

శృంగార నాయిక- "యెంకి"

(3వ పేజీ తరువాయి)

జీవులు వారు

అందుకే పంబాగ్నుల వారు యెంకి నాయుడు బావలను శృంగార రసాధిష్ఠాన దేవతలగు రతీ మన్మథులు అన్నారు అయితే పేరం వేంకటరాయశాస్త్రిగారు 'రంజా నలకూబరులు' అలంకార శాస్త్ర విరుద్ధముగా శృంగార నల్లాపములు చేసిన కారణంగా కలియగమున యెంకి నాయుడు బావలుగా జన్మించారు' అని చమత్కరించారు

ఏది ఏమైనా జానపద గేయ సాహిత్యంలోని యీ పాటలను ఎవ్వరూ మరువలేరు ఈ పాటలు స జీ వం గా వున్నంత వరకూ 'యెంకి' మన కళ్ళకు సాక్షాత్కరిస్తూనే వుంటుంది.

సహకార రంగంలో సాధించిన ప్రగతి

స్వాతంత్ర్యం లభించిన నాటి నుండి ప్రజలు, ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తున్నారు మనదేశానికి ప్రణాళికాయుతమైన ప్రగతి చాలా అనువైనదిగా భావించబడింది. ఆర్థిక ప్రగతి నిమిత్తం సహకార రంగాన్ని సాధనగా ఎంపిక చేశారు. మనఆర్థిక సాంఘికసంప్రదాయాలకు యిది బాగా అమరుతుంది. సహకార రంగాన్ని సరిఅయిన పద్ధతిలో సరిఅయిన రీతిలో అనుసరించినప్పుడు సాంఘిక న్యాయం చేకూర్చడంలో అది బాగా తోడ్పడుతుంది. ఏ వ్యక్తి వ్యక్తిగతంగా ధనికుడు కావడాన్ని అది అనుమతించదు. ధనికుడు, బీదవాడు సమానత ప్రాతిపదికపై తమ పరిశ్రమకు లభించిన ఫలితాలను సమంగా పంచుకుంటారు. కార్యక్రమాలలో సమాన భాగస్వాములుగా ఉంటారు

ప్రభుత్వం సహాయంపై ఎక్కువగా ఆధారపడేకన్నా స్వయంశక్తికి, స్వయం కృషికి నాలుగవ ప్రణాళికలో అధికప్రాధాన్యం యిచ్చారు తమ స్వంత వనరులు, శ్రామికశక్తిని సమాజ అభివృద్ధికి వినియోగించుకునేందుకు వీలుగా తమ నాయకత్వాన్ని తామే రూపొందించుకొని సత్వర కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన బాధ్యతను సహకార రంగం గుర్తించినది,

నన్నకారు, మధ్యకారు రైతులకు, బీదవారికి మధ్యతరగతి ప్రజలకు తోడ్పడాలనే లక్ష్యంతో నిర్దేశించబడిన జాతీయ నాలుగవ ప్రణాళికను దృష్టిలోఉంచుకొని 1970-71వ వార్షిక ప్రణాళికను రూపొందించారు ఈకాలంలో సహకార సంస్థాన్ని వాటీయ ప్రాతిపదికపై పునర్నిర్మించారు

1971-72 సంవత్సరంలో సహకార అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం రు. 666.22 లక్షలు రు 441.35 లక్షలు ఆంధ్రకు, రు: 224-17 లక్షలు తెలంగాణాకు కేటాయించారు.

రాష్ట్రంలో సహకార పరపతిరంగంలో రాష్ట్ర స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు, జిల్లా లేక ప్రాంతీయ స్థాయితో సహకార కేంద్ర బ్యాంకులు, గ్రామస్థాయిలో సహకార పరపతి సంఘాలతో కూడిన వ్యవస్థ నిర్వహించబడుతుంది.

1970జూన్ ఆఖరునాటికి రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు విస్తరించిన 18.71 లక్షల సభ్యులతో 14,916 వ్యవసాయ పరపతి సంఘాలు పనిచేస్తున్నాయి.1970-71లో యీ సంఘాలు వ్యవసాయ పనుల నిమిత్తం రు. 2,651.81 లక్షల మేరకు ఋణాలను వంపిణీ చేశాయి.

రాష్ట్రంలో 25 సహకార కేంద్ర బ్యాంకులు ఉన్నాయి. 3,060 మంది సభ్యులతో 18,631 సహకార సంఘాలు పని చేస్తున్నాయి. 1970-71 సంవత్సరంలో రు. 25 కోట్లమేరకు ఋణాలను మంజూరు చేసారు.

1963 సంవత్సరంలో ఆంధ్ర తెలంగాణాలలోని ఎపెక్స్ సంస్థలను కలిపివేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకును ఏర్పాటు చేసారు. ఈ ఎడు సంవత్సరాల కాలంలో యీ బ్యాంకు గణనీయమైనకృషి చేసింది. ఈ సంవత్సరంలో బ్యాంకు రు. 41.26 కోట్లమేరకు రొక్కంరూపంలోనూ డ్రాఫ్ట్ మొదలైన వాటి రూపంలోను ఋణాలను మంజూరు చేసింది. 1969-70లో యీ బ్యాంకుకు నికరంగా రు 20.62 లక్షల లాభం సిద్ధించింది.

ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు చతుర్థప్రణాళిక కాలంలో మొత్తం రు 150 కోట్ల మేరం దీర్ఘకాలిక రుణాలు ఇవ్వడానికి ఒక పథకం తయారు చేసింది సాధారణ అభివృద్ధి పథకం క్రింద రూ. 95 కోట్ల రుణాల క్రిందపంపిణీ చేయబడుతాయి. అగ్రికల్చరల్ రీఫైనాన్సు కార్పొరేషను ప్రత్యేక అభివృద్ధి పథకాల కొరకు రు 55 కోట్ల మేరకు ఆర్థిక సౌకర్యాలు కల్పిస్తుంది

ఒకలక్ష పదివేలబావులు త్రవ్వడానికి 1,55,000 పంపుసెట్లు, 4.770 ట్రాక్టర్లు కొనడానికి రుణాలుఇవ్వాలని ప్రతిపాదించబడింది. చతుర్థ ప్రణాళిక కాలంలో భారీ మధ్యతరహా ప్రాజెక్టులక్రింద 3 78 లక్షల యెకరార భూమిని అభివృద్ధి పరచడానికి రు. 15కోట్లు, 27,276 యెకరాలలో పండ్ల తోటలు పెంచడానికి రు. 1.66కోట్ల రుణాలివ్వడం జరుగుతుంది.

ప్రపంచబ్యాంకు ప్రాజెక్టు

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ అవిక్స సహకార సంఘం ప్రాథమిక భూమి తనఖా బ్యాంకుల పని విధానాలను పరిశీలించి అవి పనిచేసే పద్ధతి సంతృప్తికరంగా ఉన్నదని భావించిన తరువాత రు. 34 1 కోట్లు ఖర్చు కాగలదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయి పరపతి ప్రాజెక్టును మంజూరు చేసింది. ఇది మూడు విభాగాల అభివృద్ధి కార్యక్రమాలకు సహాయపడుతుంది. నాగార్జున సాగర పోచంపాడు ప.టి భారీ ప్రాజెక్టుల క్రింద భూమి అభివృద్ధిపర్చడం, బావులత్రవ్వకం, వంపుసెట్ల ఏర్పాట్లువంటి చిన్నతరహా నీటి పారుదల పనులను అమలుపరచి తూగర్భజలసంపదను అభివృద్ధిపర్చడం, యాంత్రికంగా వ్యవసాయంచేయడం యీ మూడు మార్గాలద్వారా వ్యవసాయాన్ని అభివృద్ధి పరచడానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ పరపతి ప్రాజెక్టు కృషిచేస్తుంది.

సహకార చక్కెర ఫ్యాక్టరీలు

సహకార చక్కెరఫ్యాక్టరీలనిర్వహించడంలో ఆంధ్రప్రదేశ్ ముందడుగు వేసింది. 1933లో ఏటికొప్పాక సహకార చక్కెర ఫ్యాక్టరీ స్థాపించబడింది సహకారచక్కెర ఫ్యాక్టరీల నిర్వహణ క్రమేణ అభివృద్ధి చెందుతున్నది. 1970-71 నాటికిమొత్తం 11 సహకార చక్కెర ఫ్యాక్టరీలు ఏర్పడినాయి. ఇందులో 8 ఫ్యాక్టరీలు చక్కెరను ఉత్పత్తిచేస్తున్నాయి. 2 ఫ్యాక్టరీలు నిర్మాణ దశలోఉన్నాయి, 1 ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభదశలోఉంది. ఈ 2 ఫ్యాక్టరీలు 1970-71 సంవత్సరంలో 6,11,682 టన్నుల చెరుకును అడి 62,325 టన్నుల చక్కెరను ఉత్పత్తిచేశాయి,

1971-72 లో మరొక 2 సహకార ఫ్యాక్టరీలు గుంటూరు జిల్లాలోని గురజాలలోను, నల్లగొండ జిల్లాలోని మిరియాలగూడాలోను రిజిష్టరు చేయబడినాయి.వీటితో సహకార చక్కెర ఫ్